

ములుగు రూరల్ : కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఐటీసీ ప్రతినిధులు

## బిల్ట్ ఫ్యాక్టరీని సందర్శించిన ఐటీసీ

మంగపేట/ములుగురూరల్, జనవరి 12: మండలంలోని కమలాపురం బిల్ట్ ఫ్యాక్టరీని శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక ఐటీసీ (ఇండియన్ టొబాకో కంపెనీ)కి చెందిన పేపర్ బోర్డు ప్రతినిధులు సందర్శించారు. గోదావరి తీరంలోని ఇంటేక్‌వెల్‌ను పరిశీలించారు. త్వరలోనే పరిశ్రమ పునరుద్ధరిస్తే కమలాపురానికి పాతరోజులు వస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు. కాగా, ఐటీసీ కంపెనీ ప్రతినిధులు కలెక్టర్ ఇలా త్రిపాఠిని ఆమె కార్యాలయంలో కలిశారు. బిల్ట్ పరిశ్రమకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను పరిశీలించి సర్వే నంబర్లతో పాటు ఇతర అంశాలపై కలెక్టర్‌తో చర్చించారు. ఐటీసీకి ఫైనాన్స్ జీఎం అవినాష్ జొరి, లీగల్ జీఎం అమిత్ కుమార్, డిప్యూటీ జీఎం ఉషారాణి, లీగల్ ప్రతినిధి ఆకాశ్ జైన్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఆర్ఐ కుమారస్వామి ఉన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన పీఓ



ట్యాప్స్ పనులను పరిశీలిస్తున్న పీఓ అంకిత్

తాడ్వాయి, జనవరి12 : మేడారం జాతర పరిసరాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను శుక్రవారం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఐటీడీఏ పీఓ అంకిత్ పరిశీలించారు. జంట వంతెనలకు ఇరువైపులా భక్తులు స్నానాలు చేసేందుకు బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాల్వపల్లి రోడ్డు రోడ్డు మరమ్మతుల పనులను పరిశీలించారు. నార్లాపురంలో ప్రతిపాదిత పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి భూముల యజమానులతో మాట్లాడారు. అమ్మవార్ల గద్దెల నుంచి చిలకలగుట్ట వరకు ట్యాప్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## గౌతమ్‌కు నేషనల్ ప్రీమియర్ అవార్డు

కన్నాయిగూడెం, జనవరి 12 : మండలానికి చెందిన కొండగొర్ల గౌతమ్ (జీఆర్ కొండా)కు వివిధ రచనలు చేసినందుకుగాను సినీనటుల చేతులమీదుగా నేషనల్ ప్రీమియర్ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియమ్‌లో గురువారం గౌతమ్ అవార్డు తీసుకున్నారు. శుక్రవారం గౌతమ్ మీడియాతో మాట్లాడుతూ పాటలు, ప్రజాస్వామ్య వ్యవస్థలపై రచనలు చేసినట్లు తెలిపారు.

## లైంగిక దాడి కేసులో పదేండ్ల జైలు

ములుగు, జనవరి 12 (నమస్తే తెలంగాణ) : లైంగికదాడి కేసులో నేరం రుజువు కావడంతో ముద్దాయికి 10 ఏండ్ల కఠిన కారాగార శిక్షతోపాటు రూ.18వేల జరిమానా విధిస్తూ ములుగు జిల్లా కోర్టు జడ్జి లలితా శివజ్యోతి శుక్రవారం తీర్పు వెలువరించారు. వాజేడు మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతిపై వెంకటాపురం(నూగూరు) మండలం మైతాపురం గ్రామానికి చెందిన గొంది శ్రీకాంత్ 2021లో లైంగిక దాడికి పాల్పడగా పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టులో హాజరు పరచగా శుక్రవారం నిందితుడు శ్రీకాంత్‌కు జైలు శిక్ష ఖరారు చేసింది.

## రామప్పలో పర్యాటకుల సందడి

వెంకటాపూర్, జనవరి 12 : మండలంలోని రామప్ప దేవాలయంలో శుక్రవారం పర్యాటకులు, విద్యార్థులు, భక్తులతో సందడిగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వేల మంది పర్యాటకులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ ద్వారా తెలుసుకున్నారు. ఆలయంలో ఉత్సాహంగా కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఫొటోలు, సెల్ఫీలు దిగారు. అనంతరం రామప్ప సరస్సులో బోటింగ్ చేసి ఆహ్లాదంగా గడిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LEASE/ RENT
★SVSL ARCADE for Corporate IT-Banks, Retail, Co-Working, Super Markets, Show Rooms etc., 10725 Sq.Fts built-up Buildings, Near: EPF Office, New Darga, NIT Road, Wgl. Cell: 8463900555, 9849197838.
NTW-323112

CHANGE OF NAME
I, the undersigned RESHMA (New Name), previously called MD RESHMA (Old Name), and residing at H.No. 5-5-175, Lashkar Bazar, Hanamkonda, Hanumakonda District-506001, T.S., India. and solemnly declare.

VEHICLES FOR SALE
★TS05UC-7972 Anil Shivarathri EICHER PRO 6025 FBT-T 2018, గమనిక: ప్రకటన తేది నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును. Auction Date: 13-01-2024, Veune: SHRIRAM AUTOMALL INDIA LTD., Cont: Shriram Finanace Limited, D.No. 24-7-29, 1st Floor, Fathima Complex, Kazipet. 9989809938, 9989313186.
NTW-00

LOST DOCUMENT
I, MUKUND VASANT GADGIL, S/o. VASANT GADGIL, R/o. H.No. 11-23-1774/1, LB Nagar, Warangal, Warangal Urban, My Original Sale Deed Document bearing No. 3001/1983 has been lost while travelling in Auto from Pochammamaidan to MGM, If found please cont.:
7793951479

CHANGE OF NAME
★I, MOHAMMED KHAJA NAJMUDDIN, S/o. MOHAMMED KHAJA MOINUDDIN, R/o. H.No. 7-7-131, Ujilibase, Hanamkonda, DH Suthoon, Warangal, T.S.- 506011, India, have Changed my name to MOHAMMED KHAJA NAJMUDDIN TABRAIZ and solemnly declare.
NTW-00

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME
★I, TANVEERSULTHANA, R/o. 1-7-711, Shanti Nagar, 4th Street, Warangal-Hanumakonda-506 001, T.S. Changed My Name as TANVEER SULTANA, W/o. Mohammad Abdul Khadeer.
NT-319332

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618 9182777213
WARANAGAL 9182777556 9182777557 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# ‘దళితబంధు’ నిధులను వెంటనే విడుదల చేయాలి

- భూపాలపల్లిలో రోడ్డెక్కిన బాధితులు
- కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా




భూపాలపల్లిలో కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్తున్న లబ్ధిదారులు

జయశంకర్ భూపాలపల్లి, జనవరి 12 (నమస్తే తెలంగాణ): దళితబంధు నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ లబ్ధిదారులు, దళితులు శుక్రవారం రోడ్డెక్కారు. దళితబంధు సాధన సమితి జిల్లా అధ్యక్షుడు భూపతి రాజు ఆధ్వర్యంలో జిల్లాలోని దళితులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగించి కలెక్టరేట్ ముందు బైఠాయించారు. వెంటనే దళితబంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను దళితబంధు కోసం ఎంపిక చేసి నిధులను కలెక్టర్ అకౌంట్లో జమ చేసినప్పటికీ ఆ నిధులను ఇంతవరకూ విడుదల చేయడం లేదని మండిపడ్డారు. ఈ సందర్భంగా భూపతి రాజు మాట్లాడుతూ దళితుల అభ్యున్నతే లక్ష్యంగా పాలకులు పనిచేయాలే తప్ప దిగజార్చేలా ఉండొద్దన్నారు. దళితబంధు పథకాన్ని యథావిధిగా కొనసాగించి, అర్హులందరికీ దళితబంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండలాలవారీగా రోడ్డెక్కి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి నాయకులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు అందజేశారు.

# డీసీసీబీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- డీసీసీబీ గణపురం శాఖ ప్రారంభం



డీసీసీ బ్యాంకు గణపురం శాఖను రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, చిత్రంలో డీసీసీ చైర్మన్ మార్నేని

గణపురం, జనవరి 12 : మండలంలోని రైతులు డీసీసీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన శాఖను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో డీసీసీబీ భవన నిర్మాణానికి వారం రోజుల్లో ప్రభుత్వ భూమిని కేటాయిస్తామని తెలిపారు. డీసీసీబీలో రైతులందరూ అకౌంట్ తెరవాలని చెప్పారు. ఉమ్మడి వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో డీసీసీబీ శాఖలు 18 ఉన్నాయని తెలిపారు. గణపురం జడ్పీటీసీ గండ్ర పద్మా సత్యనారాయణరావు, ఎంపీపీ కావటి రజితా రవీందర్, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పొట్ల నగేశ్, ఎంపీటీసీ శివశంకర్ గౌడ్, సొసైటీ చైర్మన్లు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, గండ్ర సత్యనారాయణరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహరావు, డీసీసీ బ్యాంకు మేనేజర్ రాజేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

### సమగ్రాభివృద్ధికి సహకరించాలి

రాజకీయ నాయకులు, అధికారులు మండల సమగ్రాభివృద్ధికి పనిచేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కావటి రజితా రవీందర్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత పలు శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఎంపీటీసీలు గ్రామాల్లోని సమస్యలను తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలని, చెరువులు, కుంటలు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని, గాంధీనగర్‌లో 58, 59 జీవోల కింద ఇంటిస్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని ఆదేశించారు. నగరంపల్లిలో సుద్దకుంట ఓసీ-3లో పోగా, ఆ ప్యాకేజీని కొందరు బినామీలు పొందారని, ఆ సొమ్ము రికవరీ చేసి, అర్హులకు అందజేస్తామని చెప్పారు. జిల్లా కేంద్రంలోని 100 పడకల దవాఖానలో సిటీ, ఎంఆర్ఐ స్కానింగ్ మిషన్ల ఏర్పాటుకు సీఎం నుంచి అనుమతులు వచ్చాయని, వీలైనంత త్వరగా వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ చైర్మన్లు పూర్ణచంద్రారెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో లెక్కల అరుంధతి, తహసీల్దార్ మురళీధర్‌రావు పాల్గొన్నారు.

### నియోజకవర్గ అభివృద్ధికి కృషి

రేగొండ : నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం గోరికొత్తపల్లి మండలం జగ్గయ్యపేట, రేగొండ మండలం నాగుర్లపల్లి నూతన గ్రామ పంచాయతీ భవనాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, మండల ప్రత్యేక అధికారి సామ్యేల్, ఎంపీడీవో సురేందర్, ఎంపీపీ లక్ష్మీ, సర్పంచ్‌లు సంతోష్, తిరుపతి, నర్సయ్య, రవి, కిష్టయ్య, భిక్షపతి, సాంబయ్య ఉన్నారు.

## మీడియా పాయింట్ నిర్మాణ పనులు ప్రారంభం


అడ్డుకున్న పూజారులు - పరిశీలించిన కలెక్టర్



మీడియా పాయింట్ భవన నిర్మాణానికి ముగ్గు పోస్తున్న కూలీలు

తాడ్వాయి, జనవరి 12 : వనదేవతల జాతర కవరేజ్‌కు మీడియా పాయింట్ మంచె నిర్మాణ పనులను శుక్రవారం పంచాయతీరాజ్ అధికారులు ప్రారంభించారు. జాతరలో విధులు నిర్వర్తించే అధికారులు, మీడియా ప్రతినిధులకు ఇబ్బందులు కలుగకుండా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు నూతన భవన నిర్మాణం ప్రారంభించారు. అయితే దాని పక్కనే జాతర సమయంలో పూజారులు రహస్య పూజలు నిర్వహించే పూజా మందిరం ఉండటంతో పూజలకు ఆటంకం కలుగుతుందని పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు పనులను నిలిపివేశారు. మరోచోట నిర్మించాలని అధికారులను ఆయన కోరారు. ఈ విషయాన్ని అధికారులు కలెక్టర్ ఇలా త్రిపాఠి దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ పనులు జరిగే ప్రదేశాన్ని పరిశీలించారు. మీడియా వారి సూచనల మేరకు కవరేజ్‌కు అనుకూలంగా ఉంటుందని ఇక్కడ పనులను చేపడుతున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. అయినా స్థలం మార్చి భవనం నిర్మించాలని జగ్గారావు కలెక్టర్‌ను కోరారు.

## గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు చేయాలి



అధికారులతో సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా

భూపాలపల్లి రూరల్, జనవరి 12 : భారత గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26న గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అంబేద్కర్ స్టేడియంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, పంచాయతీరాజ్ ఇంజినీర్లు, సంబంధిత అధికారులతో సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు ఎస్పీ నరేశ్‌నాయక్, ఆర్డీఓ రమాదేవి, ఏఓ మహేశ్ బాబు, డీడబ్ల్యూ నాగేశ్వర్‌రావు, డీఈఓ రాంకుమార్, ఉద్యానవనశాఖ అధికారి సంజీవరావు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలు అర్హులందరికీ చేరాలి



ప్రతిజ్ఞ చేస్తున్న కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ డైరెక్టర్ యోగేశ్‌మోహన్ దీక్షిత్

గణపురం, జనవవరి 12 : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ డైరెక్టర్ యోగేశ్‌మోహన్ దీక్షిత్ అన్నారు. శుక్రవారం మండలంలోని బస్వరాజ్‌పల్లిలో వికసిత్ భారత్ సంకల్ప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. సర్పంచ్ చెరుకు కుమారస్వామి, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారి, డీఆర్‌డీఏ పీడీ పురుషోత్తం, తహసీల్దార్ మురళీధర్‌రావు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు నిలిపివేత

కృష్ణకాలనీ, జనవరి 12 : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో శనివారం మూడు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టీఎస్ ఎన్పీడీసీఎల్ మున్సిపల్ ఏఈ కే విశ్వాస్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి, జంగేడు 33/11 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోదారులు సహకరించాలని విద్యుత్ మున్సిపల్ ఏఈ విశ్వాస్‌రెడ్డి కోరారు.

## ఈనెల 18న అప్రెంటీస్ మేళా

భూపాలపల్లి రూరల్, జనవరి 12 : ఈనెల 18న బోర్డు ఆఫ్ అప్రెంటీస్ ట్రైనింగ్ - చెన్నై ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని న్యూ మల్లేపల్లిలోని అన్వర్ ఉల్ ఉలుమ్ కాలేజీలో నిరుద్యోగ ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్, డిప్లొమా యువత కోసం అప్రెంటీస్ మేళా నిర్వహించనున్నట్లు సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి జీఎం కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 నుంచి 2023 సంవత్సరాల్లో పాసైన అభ్యర్థులు, సింగరేణి ఉద్యోగుల పిల్లలు, ప్రాజెక్టు ప్రభావిత, పునరావాస గ్రామాల వారు అర్హులని పేర్కొన్నారు. ఈ మేళాలో పాల్గొనే వారు యూజర్ ఐటీ, పాస్‌వర్డ్ పొందేందుకు తమ పేరు www.nats.education.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా నాలుగు కాపీల NATS ఎన్‌లిమెంట్ ఫామ్, విద్యార్హత ఒరిజినల్ సర్టిఫికెట్స్, నాలుగు పాస్ ఫొటోలు, 4 సెట్ల బయోడేటాతో SCCL పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా www.scclmines.com. aprenticeship లాగిన్‌లో శనివారం నుంచి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. శిక్షణ కాలంలో ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ హోల్డర్లకు ప్రతి నెల రూ.9వేలు, డిప్లొమా హోల్డర్లకు ప్రతి నెల రూ.8వేలు స్టైఫండ్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## ‘స్త్రీ నిధి’ రుణాలు ఇవ్వాలి

ఏటూరునాగారం, జనవరి 12 : మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ విజయ అధ్యక్షత వహించగా పలు అంశాలపై సభ్యులు చర్చించారు. స్త్రీ నిధి ద్వారా రుణాలు తీసుకుని చెల్లిస్తున్న వారికి తిరిగి రుణాలు ఇవ్వాలని, గ్రామాల్లో కొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు కొత్తవి వేయాలని జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ కోరారు. ఇంజినీరింగ్ శాఖ ద్వారా చేపడుతున్న పనుల వివరాలను ఏఈఈ భిక్షపతి వివరించారు. కొండాయి వాగు వద్ద డైవర్షన్ రోడ్డు పనులు చేపట్టినట్లు ఆర్‌అండ్‌బీ అధికారులు వెల్లడించారు. జంపన్నవాగు, గోదావరిలో ఇసుక క్వారీలకు అనుమతులపై ఏఈఈ రాజమొగిళి స్పష్టత ఇచ్చారు. పట్టా భూములు, ఇసుక క్వారీలకు తహసీల్దార్ ద్వారా అనుమతి ఇస్తారని, సొసైటీలకు గ్రామ సభల ద్వారా తీర్మానం చేస్తారని తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో కుమార్, ఏవో వేణుగోపాల్, పీహెచ్‌సీ వైద్యురాలు సుమలత, వైస్ ఎంపీపీ సంజీవరెడ్డి, ఎంపీటీసీలు కుమ్మరి స్వప్న, అల్లి సుమలత, గుడ్ల శ్రీలత, కోట నర్సింహులు, జాడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ రామ్మూర్తి పాల్గొన్నారు.

## నేటి నుంచి పత్తి కొనుగోళ్లు బంద్

కాటారం, జనవరి 12 : కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని రుద్ర జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రంలో 13వ తేదీ నుంచి 16 వరకు పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు ఏఎంసీ చైర్‌పర్సన్ పెండ్యాల మమతా మనోహర్, మార్కెట్ కార్యదర్శి షరీఫ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నాలుగు రోజులు పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. 17వ తేదీ నుంచి యథావిధిగా కొనుగోళ్లు జరుగుతాయని తెలిపారు.

## మల్లూరు హుండీ ఆదాయం రూ. 7.14లక్షలు

మంగపేట, జనవరి 12 : మండలంలోని మల్లూరు లక్ష్మీనర్సింహస్వామి హుండీ ఆదాయం రూ.7,14, 437 వచ్చినట్లు ఆలయ ఈవో సత్యనారాయణ తెలిపారు. గత ఏడాది నవంబర్ 30 నుంచి హుండీల ద్వారా సమకూరిన కానుకలను దేవస్థాన కల్యాణ మండపంలో శుక్రవారం లెక్కించారు. దేవాదాయ శాఖ పరిశీలకుడు అనిల్‌కుమార్, చైర్మన్ ముకుందం, అర్చకులు రాఘవాచార్యులు, రాజశేఖరశర్మ, ఈశ్వర్‌చందుశర్మ, పవన్‌కుమార్ ఆచార్యులు, సీతారాములు, సుధీర్, నీలకంఠేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

ఏటూరునాగారం, జనవరి 12 : గ్రామాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు రూపొందించాలని అడిషనల్ కలెక్టర్ శ్రీజ కోరారు. స్థానిక రైతు వేదికలో శుక్రవారం జీపీ డెవలప్‌మెంట్ ప్లాన్‌పై ఏటూరునాగారం, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, మంగపేట, తాడ్వాయి మండలాల కార్యదర్శులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పక్కా ప్రణాళికను ఏవిధంగా తయారు చేయాలో వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు, జేపీఎస్‌లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పుస్తక ఆవిష్కరణ

ములుగు రూరల్, జనవరి 12 : భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని శుక్రవారం సీఐ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. సీఐ రంజిత్‌కుమార్ మాట్లాడుతూ యువత, విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ములుగు, వెంకటాపూర్ ఎస్సైలు వెంకటేశ్వర్, చల్లా రాజు, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల భిక్షపతి గౌడ్, జన్ను సాంబయ్య, కుర్రి దినాకర్, రాములు, పాషా, రవిపాల్ పాల్గొన్నారు.

## గైర్హాజరైన వారిపై చర్యలు తీసుకోవాలి

వెంకటాపురం (నూగూరు), జనవరి 12 : ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ సతీశ్‌కుమార్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలోని పలు సమస్యలపై అధికారులను ప్రజా ప్రతినిధులు నిలదీశారు. సర్వసభ్య సమావేశానికి హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఏఈవోలు పర్యటించి రైతులకు వ్యవసాయ సమస్యలపై సలహాలను ఇవ్వాలన్నారు. జడ్పీటీసీ పాయం రమణ, ఎంపీడీవో అడ్డూరి బాబు, వ్యవసాయ అధికారి గుంటక నర్సింహారావు, సీడీపీఓ శిరీష, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## సీపీని కలిసిన ములుగు ఎస్పీ



పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్పీ

ములుగు రూరల్, జనవరి 12 : ములుగు జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎస్పీ శబరీష్ శుక్రవారం వరంగల్ సీపీ అంబర్ కిశోర్‌ఝా, ములుగు జిల్లా జడ్జి లలితా శివజ్యోతిని వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి ఎస్పీ పుష్పగుచ్ఛం అందించారు. ఫిబ్రవరిలో జరిగే మేడారం జాతర నిర్వహణ, జిల్లాలోని శాంతిభద్రతల అంశాలపై సీపీతో ఎస్పీ చర్చించారు.

## ప్లాస్టిక్ నిర్మూలన అందరి బాధ్యత

గోవిందరావుపేట/ ములుగు రూరల్, జనవరి 12 : ప్లాస్టిక్ నిర్మూలన అందరి బాధ్యత అని ములుగు డీఎఫ్ఓ జోగేందర్ అన్నారు. శుక్రవారం లక్నవరం సరస్సు పరిసర ప్రాంతాల్లో ఫారెస్టు అధికారులు, సిబ్బందితో కలిసి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను వాడొద్దని సూచించారు. బుస్సాపురం సర్పంచ్ శ్రీలత, ఎఫ్ఆర్వో మాధవీ శీతల్, శోభన్, డిప్యూటీ ఆర్వో వేణు, ఎఫ్ఎస్ఓలు గోపాల్, సుజాత, ఎఫ్‌బీఓ లాల్ పాల్గొన్నారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామ శివారులోని ఎర్రిగట్టమ్మ పరిసర ప్రాంతాల్లో ప్లాస్టిక్‌ను ఎఫ్‌డీఓతోపాటు ఎఫ్ఆర్వో శంకర్, ములుగు రేంజ్ ఫారెస్టు అధికారులు, సిబ్బంది సేకరించారు.

## మేడారంలో భారీ సంఖ్యలో భక్తులు

తాడ్వాయి, జనవరి12 : వనదేవతల దర్శనానికి భక్తులు శుక్రవారం భారీ సంఖ్యలో తరలివచ్చారు. సంక్రాంతి సెలవులు కావడంతో తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. గద్దెల ప్రాంగణంతో పాటు జాతర పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. సినీ డైరెక్టర్ రవిచందర్ కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## సాదాసీదాగా పలిమెల సర్వసభ్య సమావేశం

పలిమెల, జనవరి 12 : మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఎంపీపీ కురుసం బుచ్చక్క అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతనిధులు హాజరయ్యారు. అధికారుల ఆయా శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సర్పంచ్‌లను అధికారులు సన్మానించారు. ఎంపీటీసీ దండెర కల్యాణి, తహసీల్దార్ హేమ, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో ప్రకాశ్‌రెడ్డి, ఏపీఎం రవికుమార్, ఏపీవో సునిత, సర్పంచ్‌లు పుష్పలత, రమాదేవి, నరేశ్, సుక్కమ్మ, నాగయ్య పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలు ప్రారంభం

వెంకటాపురం (నూగూరు), జనవరి 12 : మండలంలోని పాత్రాపురం గ్రామ యూత్ ఆధ్వర్యంలో రెండు జిల్లాల వాలీబాల్ పోటీలను శుక్రవారం జడ్పీటీసీ పాయం రమణ ప్రారంభించారు. గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతి రూ.20వేలు, ద్వితీయ రూ.15వేలు, తృతీయ రూ.10వేలు ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ పాల్గొన్నారు.


## కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీ ఏర్పాటు

మహదేవపూర్, జనవరి 12 : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం యాంటీ డ్రగ్ కమిటీ ఏర్పాటు చేశారు. డ్రగ్స్‌తో కలిగే నష్టాలపై అధ్యాపకులు, విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ నర్సయ్య, ఎస్సై రాజ్‌కుమార్, అధ్యాపకులు ప్రసాద్, సదాశివ్ పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభం

గణపురం, జనవరి 12 : మండలంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధి రంగారావుపల్లి నుంచి దశరథం తండా వరకు ఎన్ఆర్ ఈజీఎస్ నిధుల రూ.20లక్షలతో మూడు కిలోమీటర్లు చేపట్టే మట్టిరోడ్డు పనులను కొండాపూర్ సర్పంచ్ మామిడి రవి శుక్రవారం ప్రారంభించారు. ఎంపీటీసీ మంద అశోక్‌రెడ్డి, ఉప సర్పంచ్ కొత్తపల్లి కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి సాయిని రమేశ్, రామేశ్వర్‌రావు, ఉపేందర్‌రావు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



కృష్ణకాలనీ: డీవైఎస్‌వో రఘును సన్మానిస్తున్న క్రీడా సంఘాల నాయకులు, యువకులు

నమస్తే, నెట్‌వర్క్: స్వామి వివేకానంద జయంతి శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జయశంకర్ జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయంలో జాతీయ యువజనోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి సీహెచ్ రఘును క్రీడా సంఘాల నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. మహదేవపూర్‌లోని స్వామి వివేకానంద విగ్రహానికి నెహ్రూ యూత్‌క్లబ్ అధ్యక్షుడు అన్కారీ ప్రభాకర్ వివేకానంద విగ్రహానికి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్హర్ మండలం తాడిచర్ల జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్ విద్యాధికారి, ప్రిన్సిపాల్ దేవరాజు, మహాముత్తారం ఎంపీడీవో కార్యాలయంలో, చిట్యాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో, కాటారంలో కాంగ్రెస్ నాయకులు, యువకులు, ఉపాధ్యాయులు, వాజేడులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.